భారత రాజ్యాంగ రథయాత్ర


రాజ్యాంగ పుస్తక నమూనాతో రథయాత్ర చేపట్టిన నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆదివారం ధర్మసమాజ్ పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల గుండె చప్పుడు అయిన భారత రాజ్యాంగ రథయాత్రను నిర్వహించినట్టు పార్టీ జిల్లా కన్వీనర్ భువనేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, జిల్లా నాయకులు అరవింద్, రాజు, గంగరాజు, పర్శరాములు,కవిన్, రామకృష్ణ,గణేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారునికి సన్మానం


క్రీడాకారుడిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రానికి చెందిన జాతీయస్థాయి క్రీడాకారుడు బి.సాయికుమార్‌ను ఆదివారం సన్మానం చేసినట్లు మాజీ సర్పంచ్ బండారి సంజీవ్ తెలిపారు. వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయిలో పాల్గొని అత్యంత నైపుణ్యం కనబరచాలని అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ క్రీడతోనే పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు, ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు, ఆర్ రాజా గౌడ్ పిడి సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేసేలా
ప్రభుత్వ సంక్షేమ ఫలాలు


కామారెడ్డిలో జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపిస్తున్న కలెక్టర్, పోలీసు అధికారులు, ఎమ్మెల్యే, అధికారులు

- అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలు
- సంక్షేమం నిరంతరం
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్‌లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కంఠేశ్వర్/కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతులు రాజులవుతారని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతుకూలీ భరోసా పథకాలతో పాటు సన్న వడ్లకు బోనస్ చెల్లింపులతో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. దీంతో పాటు సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కలెక్టరేట్ లో జరిగిన వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , ఎస్పీ సింధు శర్మ లు పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ ప్రసంగించారు. రైతు రుణమాఫీ పై మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలనే తలంపుతో తొలిసారిగా రెండు లక్షల రూపాయల వరకు ఒకే దఫాలో రైతులను రుణ విముక్తి చేయడం జరిగిందన్నారు జిల్లాలో పంటల రుణమాఫీ లక్ష, 258 మంది రైతులకు 718 కోట్ల రూపాయలను రుణమాఫీ చేసినట్టు తెలిపారు. రైతు భరోసా కింద వ్యవసాయ అభివృద్ధి రైతు సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యత అంశంలో భాగంగా రైతు భరోసా సహాయాన్ని ప్రతి సంవత్సరం ఎకరాకు 12 వేలకు పెంచినట్టు తెలిపారు. వారి ధాన్యం కొనుగోలు విషయంపై మాట్లాడుతూ గత వానకాలంలో పండిన 4 లక్షల 31 వేల, 549 మెట్రిక్ టన్నల వరి ధాన్యాన్ని 424 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి 1001 కోట్ల, 20 లక్షల, రూపాయలను 86వేల,749 మంది రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో జిల్లాలో ఒక లక్ష 663 మెట్రిక్ టన్నుల సన్న రకం వడ్లను 15,889 మంది రైతులు నుండి కొనుగోలు చేసి 51 కోట్ల రూపాయల బోనస్ చెల్లించినట్టు తెలిపారు.




నిజామాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు.. వేడుకకు హాజరైన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది

కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డులను పంపిణీ ఏర్పాటు చేస్తున్నామని, మీసేవ ద్వారా రేషన్ కార్డులలో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామసభల ద్వారా ఆమోదించుకొని అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రూ.500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిపై ఆయన వివరించారు. నేటి నుండి అమలు చేయబడుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు పథకాలలో ఇంకను మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వారిని ఈ పథకంలో చేర్చనున్నట్టు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.

అనంతరం రాజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాన్సువాడ బి.సి.హాస్టల్ విద్యార్థినిలచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆ తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు జ్ఞాపికలను కలెక్టర్ అందజేశారు. సి.ఎం.కప్ క్రీడోత్సవాల నిర్వహణ కోసం విరాళాలు అందించిన సఫల ఫార్మా ఇండస్ట్రీస్ ఎం.డి. పైడి ఎల్లారెడ్డి, గాయత్రి షుగర్స్ ఎం.డి. వేంకటేశ్వర రావు లను సత్కరించారు. అనంతరం సి.ఎం. కప్ క్రీడల్లో విజేతలకు బహుమతి ప్రదానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ (ట్రేని ఎస్పీ) ఎస్.పి. చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం, హౌసింగ్, ట్రాన్స్ కో, ఆర్టీసీ, వైద్యారోగ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రవాణా శాఖ, 108, 102 అంబులెన్స్ లు, సంచార పశు వైద్యశాల తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్ల నమూనాతో కూడిన హౌసింగ్ శకటానికి మొదటి బహుమతి దక్కగా, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్న ఆర్టీసీ శకటం ద్వితీయ, వైద్యారోగ్య శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి.

ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. కాకతీయ హైస్కూల్, విశ్వ వికాస్, ఆర్.బీ.వీ.ఆర్.ఆర్, అభ్యాస స్కూల్, విజయ్ హైస్కూల్ తదితర పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమొంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.


నిజామాబాద్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థులు..


మొదటి బహుమతి పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం శకటం


కామారెడ్డిలో నృత్యప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న కలెక్టర్


సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో జిల్లా నాయకులు


ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఇన్‌చార్జితో చర్చిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

సంగారెడ్డిలో జరుగుతున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలకు కామారెడ్డి జిల్లా నుండి ప్రతినిధులుగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్తనరసింహులు హాజరైయ్యారు. మొదటి రోజు బహిరంగ సభ అనంతరం రెండో రోజు ఆదివారం నిర్వహించి ప్రతినిధుల సభకు సీపీఐ(ఎం) జాతీయ కోఆర్డినేటర్ కామ్రేడ్ ప్రకాష్ కారత్, ముఖ్య అతిథులుగా హాజరై అంతర్జాతీయ రాజకీయాలు వివరించినట్టు పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పెట్టిన రాజకీయ నివేదికపై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు, జిల్లా ఇన్‌చార్జి రమతో కలిసి కామారెడ్డి జిల్లా ప్రతినిధుల బృందం ప్రతినిధులు చర్చించినట్టు తెలిపారు.

నంబర్‌ప్లేట్ లేని 30 బైక్‌లు సీజ్


పోలీసులు సీజ్ చేసిన బైక్‌లు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను సీజ్ చేశారు. వాహనాల సీజ్‌పై ఎస్సై ఆంజనేయులును వివరణ కోరగా గాంధారి మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి నెంబర్ ప్లేట్లు లేని వాహనాల కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టగా, దాదాపు 30 ద్విచక్ర వాహనాలు ఎలాంటి నెంబర్ ప్లేట్లు లేకుండా అలాగే నెంబర్ ప్లేట్ సరిగా లేకుండా ఉన్న వాహనాలు గుర్తించి సీజ్ చేసినట్టు తెలిపారు. ద్విచక్ర వాహనాలు దొంగతనం అవుతున్న నేపథ్యంలో, అలాగే గొలుసు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో కచ్చితంగా ప్రతి ఒక్క వాహనదారుడు నెంబర్ ప్లేట్లు విధిగా పెట్టుకోవాలని అలాగే ప్రతి ఒక్క ద్విచక్రవాహనుదారుడు హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఎస్సై ఆంజనేయులు ట్రైనింగ్ ఎస్సై అరుణ్ కుమార్, గాంధారి పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇక్కట్లు వచ్చినా..
సంక్షేమ పథకాలు ఆపబోం

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ
- జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం
- పలు చోట్ల ప్రారంభించిన ఎమ్మెల్యేలు



లబ్ధిదారులకు పథకం ప్రొసీడింగ్ అందజేసి శుభకాంక్షలు తెలుపుతున్న షబ్బీర్‌అలీ.. నాగిరెడ్డిపేట్ : ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి/లింగంపేట్/నాగిరెడ్డిపేట్/జుక్కల్/పెద్దకొడప్‌గల్

కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న రైతు భరోసా, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు. నాలుగు పథకాలు ఆరంభించి లబ్ధిదారులకు చెక్కులు, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పథకాలు అందజేస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఇచ్చిన మాట తప్పదు, మడమ తిప్పద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్, కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గూడెం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి నిమ్మ మోహన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నాగిరెడ్డిపేట్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని మండలంలోని అచ్చాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఏ డి ఏ రత్నం, ఎంపీడీవో ప్రభాకర్ చారి, తాసిల్దార్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్ర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి (లింగంపేట్) : ఎల్లారెడ్డి పట్టణంలో 300 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పత్రాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నిర్మాణాలు ఎవరు పట్టించుకోక అసంపూర్తిగా ఉండి, మధ్యలో ఆగిపోయి, సగం కూలిపోయి, దొంగలకు, తాగుబోతులకు అడ్డాగా మారిందని, ఇటువంటి సంఘటనలు చూడలేక ప్రత్యేక శ్రద్ధ చూపి నిరంతరం అధికారులతో మాట్లాడుతూ వారిపై ఒత్తిడి తెస్తూ ఇళ్లను పూర్తి చేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ , మున్సిపల్ ఛైర్మన్ పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్, రజిత వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సింగిల్ విండ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం : జుక్కల్ ఎమ్మెల్యే

జుక్కల్ : పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని "రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు " సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా జుక్కల్ మండలం బంగారుపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లో జమ కానున్నట్టు తెలిపారు. నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందులో ఎటువంటి పైరవీలకు, అవినీతి జరగడానికి తావు లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రాము, ఆర్ ఐ రాంపటేల్, ఉపాధి హామీ ఏపీఓ తులసి రామ్, గ్రామ సెక్రెటరీ ప్రశాంత్, గ్రామస్తులు మాణిక్ రావు పటేల్, బాలాజీ, గంగాధర్, మారుతి పటేల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని చిన్న తక్కడ్ పల్లి గ్రామ పంచాయతీ లో ఆదివారం నాలుగు పథకాలను ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, తహసీల్దార్ దశరథ్, ఎంపీడీఓలక్ష్మి కాంత్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,చిప్ప మోహన్, బన్సీలాల్, గణపతి రావు, హైమద్, కల్లూరి పండరీ పార్టీ నాయకులు, గ్రామా పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి తాళం అందజేస్తున్న ఎమ్మెల్యే.. జుక్కల్‌లో అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంత్‌రావు

హామీల అమలుపై ప్రశ్నిస్తే కేసులా.?

ఇందిరమ్మ రాజ్యమంటే మీ ఇష్టా రాజ్యమా?
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి ధ్వజం
హామీలు అమలు జరిగినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్


మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డితో సహా కాంగ్రెస్ నేతలు పుట్టి పెరిగిన గ్రామాలలో ఎన్నికల హామీలు నూరు శాతం అమలు జరిగాయా? నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా. లేకుంటే కాంగ్రెస్ నేతలు రాజకీయాల నుంచి తప్పుకుంటారా? దమ్ముంటే నా ఛాలెంజ్ ను స్వీకరించండి' అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యులు ఆశన్నగారి జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. ఇందిరమ్మ రాజ్యమంటే మీ ఇష్టా రాజ్యమా? అని ఆయన మండి పడ్డారు. వైఫల్యాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు. ప్రజా పాలనంటే అబద్ధాలు, అవినీతి, అరాచకాలేనా?. మంత్రులవన్నీ కంత్రీ మాటలేనని ఆయన ఎద్దేవా చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హామీల అమలులో ప్రజలకు సర్కారు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలను మండలానికి ఒక గ్రామం చొప్పున జిల్లాలోని 35మండలాల్లో కేవలం 35 గ్రామాల్లోనే ప్రారంభించారని ఆయన తెలిపారు. అవి కూడా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వగ్రామం భీమ్ గల్ రహమత్ నగర్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్వగ్రామం రేకులపల్లి, బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి స్వగ్రామం సిర్నాపల్లి, ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్వగ్రామం అంకాపూర్, కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి స్వగ్రామం కోమన్ పల్లి, ఎంపి అరవింద్ స్వగ్రామం వేల్పూర్ వంటి ముఖ్య నేతల సొంతూళ్లలో తప్ప ఇతర గ్రామాలలో ప్రభుత్వ పథకాల ఊసే లేదన్నారు. 'ఈ 35 గ్రామాలలో ఏ ఊరికైనా పోదాం. ప్రజలతో మాట్లాడుదాం. నూరుశాతం హామీలు అమలవు తున్నాయని ప్రజలు చెబితే నేను అక్కడికక్కడే రాజకీయాలను వదిలేస్తా. లేకుంటే కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు వదిలేసి ముక్కు నేలకు రాస్తారా?' అని ప్రశ్నించారు.

కాంగ్రెస్, బీజేపీ లవి తుగ్లక్ రాజకీయాలని ఆయన విమర్శించారు. తెలంగాణ తుగ్లక్ సీఎం రేవంత్ రెడ్డి అని,ఆర్మూర్ తుగ్లక్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అని, నిజామాబాద్ తుగ్లక్ ఎంపీ అరవింద్ అని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చెప్పేవి జోకర్ మాటలు, చేసేవి బ్రోకర్ పనులని, ఒక్క రూపాయికే వైద్యం అందిస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ మోసాలపై ప్రజలు తిరగ బడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పై కాంగ్రెస్ నాయకుల వీరంగాలకు, అడుగుదీసి అడుగేస్తే పెడుతున్న అక్రమ కేసులకు, బీఆర్ఎస్ భయపడే రకం కాదన్నారు. పోరాడుతూనే ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలో ఎండగడుతూనే ఉంటామని జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్య ప్రకాష్, గంగామణి పాల్గొన్నారు.

ముప్కాల్ ఏఈ శ్రీనివాస్‌కు ఉత్తమ 'బెస్ట్ సెక్షన్ అవార్డు'



నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ విద్యుత్ అధికారి ఏఈ శ్రీనివాస్ ఉత్తమ 'బెస్ట్ సెక్షన్ అవార్డు'ను కరీంనగర్ సీఎండీ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని కార్పోరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ముప్కాల్ విద్యుత్ సిబ్బంది పోశెట్టి, నగేష్, వసంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు 'ఉత్క్రుష్ట్ సేవ పదక్' అందజేత



నవతెలంగాణ-ఏర్గట్ల

గత 17 సంవత్సరాలుగా వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించి.. ప్రస్తుతం ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ భూమేష్ ఉత్తమ సేవలకు గాను రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ చేతుల మీదుగా 'ఉత్క్రుష్ట్ సేవ పదక్' పతాకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ భూమేష్ మాట్లాడుతూ... నా సేవలనుగానూ ఈ పతాకం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్గట్ల పోలీస్‌లు ఆయనను అభినందించారు.


భీంగల్ రూరల్: జెండావందనం చేస్తున్న పోలీసులు



డిచ్‌పల్లి: టీయూలో జెండా ఆవిష్కరణ..


ఎడపల్లి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


కంఠేశ్వర్: బీఆర్ఎస్ కార్యాలయంలో...

ఘనంగా గణతంత్ర దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు.. రెపరెపలాడిన జెండా

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పలు రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట ఆయా పార్టీల నాయకులు జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల నృత్యాలు, ప్రత్యేక వేషాధారణలు ఆకట్టుకున్నాయి.

నవతెలంగాణ-విలేకరుల బృందం


కంఠేశ్వర్: జెండావందనం చేస్తున్న పోలీసులు


జక్రాన్‌పల్లి: జెండాను ఆవిష్కరిస్తున్న పలువురు



నందిపేట్: శ్రీ సూర్యోదయ విద్యాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ నాగారావు


కంఠేశ్వర్: మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు


నిజామాబాద్ సిటీ: వైద్య కళాశాలలో జెండావందనం చేస్తున్న దృశ్యం


పోతంగల్‌లో...



డిచ్‌పల్లి: ఇందల్‌వాయి మండలం తిర్మన్‌పల్లి జీపీ ఎదుట జెండా ఆవిష్కరణ


రెంజల్: జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు


ఎడపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో...


బాల్కొండ: శాంభవి హైస్కూల్‌లో...


బోధన్: వివిధ వేషాధారణల్లో చిన్నారులు


ధర్పల్లిలో...


బాల్కొండ: సేయింట్ అలీయుద్దీన్ విద్యార్థులకు బహుమతులు


ఎడపల్లి: టీఎస్ఆర్‌జేసీలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


కమ్మర్‌పల్లి: నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


బోధన్: నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


వర్ని: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో...


నవీపేట్‌లో...


మాక్లూర్: ఎంపీడీవో కార్యాలయంలో...


జక్రాన్‌పల్లి: సమైక్య కార్యాలయంలో...


కంఠేశ్వర్: టీఎన్‌జీవో కార్యాలయంలో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు అల్పాహారానికి విరాళాలు



నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని పెద్దఏడ్గి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం గ్రామానికి చెందిన పలువురు దాతలు నగదును విరాళంగా ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన ఎంఈఓ తిరుపతయ్య 2000 రూపాయలు, జుక్కల్ మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డి ఉమాకాంత్ రెండు వేల రూపాయలు, పెద్ద ఏడికి గ్రామానికి చెందిన యూత్ రవి 1000 రూపాయలు అందజేశారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మొగిలిపల్లి భూమేష్ యాదవ్‌ను కామారెడ్డి మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ ఆదివారం కలిసి సన్మానించి అభినందన తెలిపారు. కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మొగిలిపల్లి భూమేష్ యాదవ్ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చర్ల లింగం ఇతర ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దోమకొండ: జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న అధికారులు, పోలీసులు



జుక్కల్‌లో...



ఎల్లారెడ్డి(లింగంపేట్): ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



లింగంపేట్: భారత మాత వేషాధారణలో విద్యార్థులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



సాందీపనిలో..



మద్నూర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర వేడుకలు



తాడ్వాయి: జెండా ఆవిష్కరిస్తున్న తహసిల్దార్



నిజాంసాగర్‌లో...



కామారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



పెద్దకొడప్‌గల్: ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



పిట్లం: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



రామారెడ్డిలో...



నాగిరెడ్డిపేటలో...

ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని బంగారు పల్లి గ్రామానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును గ్రామానికి చెందిన మాణిక్ రావు పటేల్ సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాలాజీ, సాయిలు, మారుతి పటేల్, జల్లేవార్ గంగాధర్, పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ చైర్మన్‌కు పరామర్శ



మాజీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్
మండల కేంద్రంలోని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ తండ్రి ఇటీవలే మరణించారు. ఈ విషయం తెలిసిన కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదివారం రాజేందర్ పరామర్శించారు. ఆయన వెంట జూకంటి మోహన్ రెడ్డి, శంకర్, గైన శ్రీనివాస్ గౌడ్, దశాత్ రెడ్డి, కమలాకర్ రావు, వంగిటి రమేష్, బిట్ల శంకర్, కొప్పుల నర్సారెడ్డి, బాల్‌రెడ్డి, బాలరాజు శ్రీను వెంకట్ తదితరులు ఉన్నారు.

కామారెడ్డి కమిషనర్ స్పందనకు సన్మానం



కమిషనర్‌ను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి
మున్సిపల్ కమిషనర్ స్పందనను కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల సంఘం (ఏఐటియుసి) ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాల బొక్కెలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక చాలీచాలని వేతనాలతో నెట్టుకు వస్తున్నామని, ప్రస్తుతం వేతనాలు విడుదల చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సలహాదారుకు షబ్బీర్‌అలీకి విన్నవించుకోగా.. ఆయన సూచన మేరకు కమిషనర్ స్పందన దీనిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ ఇచ్చినందుకు కమిషనర్ కు, మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నటుట తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఇ, వేణుగోపాల్, ఏ ఈ, శంకర్, ఎఫ్ బి ఓ, శ్యామ్, పి హెచ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కార్మిక సంఘం నాయకులు వి ఎల్, నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ , మునిసిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు మీర్జా ఆయాజ్ బేగ్ , ప్రధాన కార్యదర్శి ఎన్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ రోజు సైతం గాంధీ విగ్రహాన్ని పట్టించుకోరా..?



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండల కేంద్రంలో కొనసాగుతున్న జాతీయ రహదారి ఏర్పాటు పనుల్లో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహాన్ని చౌరస్తా నుంచి తొలగించి ఓ భవనం కూ డా పక్కన నిలబెట్టిన విషయమై ఇటీవల నవతెలంగాణ ప్రత్యేక కథనం ప్రచు రించిన విషయం విధితమే. కాగా ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతుండగా.. మండల కేంద్రంలో గాంధీ విగ్రహాన్ని పట్టించు కునే నాథుడే కరువైయ్యాడు. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా స్పందిస్తారో లేదో వేచి చూడాలి.

బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డు



బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డును అందుకుంటున్న సాయికుమార్

నవతెలంగాణ-మద్నూర్
76వ గణతంత్ర వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బెస్ట్ ఎంప్లాయిమెంట్‌కు ఎం.సాయికుమార్ ఎంపికయ్యారు. ఆదివారం అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్‌టిఓ కార్యాలయంలో జూనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహించే ఎం.సాయికుమార్‌కు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌టిఓ అధికారి శివరాజ్ మాట్లాడుతూ.. సాయికుమార్ సేవలు అమూల్యమైనవని ఆయనను అభినందించారు.

స్కూల్‌కు సౌండ్‌బాక్స్ అందజేత

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ మండలంలోని సుల్తాన్ పేట్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కుటుంబ పెద్దలైన బాబు పటేల్ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలకు సౌండ్ బాక్సును ఆదవారం. ఈ సందర్భంగా బాబుపటేల్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువతో ఘనంగా సత్కరించింది.

రైతులంతా ఐకమత్యంగా ఉండాలి



జెండాను ఆవిష్కరించిన ఎఫ్‌పిఓ రైతు సంఘం అధ్యక్షులు

నవతెలంగాణ-మద్నూర్
వ్యవసాయ రైతులు పండించిన పంటలకు సరైన ధరలు, మందులు, విత్తనాలు లభించాలంటే రైతులంతా ఐక్యమత్యంగా ఉన్నప్పుడే రైతుకు జరిగే అన్యాయాలను అరికట్టవచ్చని మండల కేంద్రంలోని ఎఫ్‌పిఓ రైతు సంఘం అధ్యక్షులు చాట్ల గోపాల్ అన్నారు. ఆదివారం గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎఫ్‌పిఓ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మద్నూర్ మార్కెట్ యార్డులో సోయా పంట కొనుగోలు జరగకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. రైతులు సోయా పంటను అమ్ముకునేందుకు మద్నూర్ మార్కెట్‌కు తీసుకువచ్చిన కొనుగోలు కేంద్రం ఈ నెల 7తేదీతో మూసివేయడం దాదాపు వేలాదికుంటలా సోయా పంట కొనుగోలు జరగక రైతులకు అన్యాయమే జరిగిందని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని తెలిపారు. రైతులంతా ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ కమిటీ సభ్యులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సాతెల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)
ఎల్లారెడ్డి మండలం సాతెల్లి గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సింగల్ విండో చైర్మన్ నర్సింలు ఇమ్రాన్ అరవింద్ గౌడ్ దళిత సంఘం నాయకులు సురేందర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు వితరణ



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండలంలోని పోచారం గ్రామంలో గల ఎంపియుపిఎస్ పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రీడలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్‌రెడ్డి బహుమతులను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

ఏఎస్‌ఐకి సేవాపతకం అందజేసిన కలెక్టర్



నవతెలంగాణ-పిట్లం
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న లింబాద్రి ఉత్తమ సేవలు అందించినందుకు గాను కేంద్ర హెూంశాఖ ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అయనకు సేవా పథకాన్ని అందజేశారు. ఏఎస్ఐ లింబాద్రి సేవా పథకం అందుకోవడం పట్ల స్థానిక సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా నవతెలంగాణ



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా నవతెలంగాణ పనిచేస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు అన్నారు. ఆదివారం నవతెలంగాణ 2025 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా నవతెలంగాణ పత్రిక ప్రజలకు వివరిస్తుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపేట నవతెలంగాణ రిపోర్టర్ షాబుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు విక్రాంత్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీరామ్‌గౌడ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ సాయిలు, నాయకులు షాహిద్ పాషా, ధనుంజయ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
నాగిరెడ్డిపేట్ మండలంలోని చీనురు గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షుడు బాతుల దుర్గారావు తెలిపారు. అధ్యక్షుడిగా బాతుల దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా దాసరి మల్లేష్, కార్యదర్శిగా బాతులా నిఖిల్, కోశాధికారిగా దాసరి వెంకటేష్, సలహాదారులుగా మాసగల రాములు, కోనేటి శ్రీను, సభ్యులుగా దాసరి విష్ణు, ఉష మల్ల బాలరాజు, శ్రీకాంత్, దాసరి రమేష్ ,దాసరి సాయిలను నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మున్సిపల్ అధికారుల, సిబ్బంది సహకారం మరువలేను

- నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ అధికారుల, సిబ్బంది సహకారాన్ని మరువలేనని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మేయర్ పదవీ కాలంలో అనునిత్యం పిలిచిన వెంటనే స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో భాగస్వాములైన కమిషనర్ దిలీప్ కుమార్‌కు, అసిస్టెంట్ కమిషనర్ శంకర్‌కు, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్‌కు, మున్సిపల్ ఇంజనీర్ మురళికి, డీసీపీ శ్యామ్ కుమార్‌కు, మేనేజర్ జనార్ధన్‌కు, డీఈలకు, ఏఈలకు, శానిటేషన్ సూపర్‌వైజర్లకు, మెప్మా సిబ్బందికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

హైస్కూల్‌కు కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ అందజేత



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చింతలూరు గ్రామంలో హైస్కూల్‌కు అదే గ్రామానికి చెందిన సిఏ నాగుల ప్రశాంత్ రూ.50 వేల విలువగల కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ అందజేసినట్లు కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ తెలిపారు. చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న నాగుల ప్రశాంత్ కంప్యూటర్, స్కానర్, ప్రింటర్‌ను సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, నాగుల సుజిత్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు లచ్చన్నకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకుడిగా నర్సయ్య

- ప్రశంసాపత్రాన్ని అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలోని ప్రభుత్వ ఇంటర్మీడియెట్ జూనియర్ కళాశాలల అధ్యాపకులలో ఉత్తమ అధ్యాపకునిగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు నర్సయ్య ఎంపికయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చేతుల మీదుగా ఆదివారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ఉత్తమ అధ్యాపకునిగా ఎంపికైన నర్సయ్యను అభినందించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహారా ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని బి.బి.సి. పాఠశాల వర్ని రోడ్‌లో ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులు లయన్ బి.నరసింహారావు విద్యార్థులను ఉద్దేశించి రాజ్యాంగం హక్కులు, విలువలపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతిని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ సి.ధనంజయరెడ్డి, ఈసి మెంబర్ టి.ప్రవీణ్ కుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సూర్య ఆరోగ్య సంస్థ సీఈవో డాక్టర్ సూర్యతేజ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ సాత్విక రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా సిబ్బందితో పాటు, సూర్య ఆరోగ్య సంస్థ చైర్ పర్సన్ సూర్య భగవాన్, సిబ్బంది సిఓఓ రాజేంద్రకుమార్ విక్రమ్, వినోద్ కుమార్, ప్రశాంత్, వర్డ్ ఆర్గనైజేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలి 31వ తర్ప నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని గౌతంనగర్ పద్మశాలి 31వ తర్ప నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులుగా జంగం నాగభూషణం, సెక్రటరీ బండి సదానందం, కోశాధికారిగా పుల్గం వెంకటేష్, క్రైకె రాజేందర్, ఉపాధ్యక్షులుగా విద్యాసాగర్, గంగాధర్, గుండాల మురళి, రమేష్, జాయింట్ సెక్రటరీగా నర్సింలు, మస్న మల్లేష్, మధె, దాసరి నితీన్, గంగుల శివ, ముఖ్య సలహాదారులుగా వనమాల ప్రవీణ్, చౌకి రమేష్, అవదూత మోహన్, బత్తుల నర్సయ్య, దాసర్‌వార్ గురుదాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంఘం, జిల్లా సంఘం, తర్పల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐకి ప్రశంసాపత్రం



ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ స్వప్నకు ప్రశంసాపత్రం అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ నేరాలను అరికట్టడంలో, మాదకద్రవ్యాలను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ స్వప్నకు తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి పంపిన ప్రశంసపత్రాన్ని ఆదివారం నగరంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు



జెండాను ఆవిష్కరిస్తున్న ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు తెలిపారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక మినీ ట్యాంక్ బండ్‌లోని ఆటో యూనియన్ స్టాండ్ వద్ద జాతీయ జెండాను ఆటో యూనియన్ అధ్యక్షులు కటారి రాములు ఎగురవేశారు. ఈ సందర్భంగా కటారి రాములు మాట్లాడుతూ.. 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందని అన్నారు. అదేవిధంగా రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. వాక్ స్వాతంత్ర్యం కోసం, లౌకికవాదం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కార్మికులకు 12 గంటల పని నుంచి 8 గంటల పనిని తగ్గించి ఉపశమనం కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర అధ్యక్షులు కృష్ణ, నాయకులు రాఫీఉద్దీన్, ఇర్ఫాన్, మజ్జు, జమీర్, జావేద్ భాయ్, వాజిద్ ఖాన్, రహీమ్‌భాయ్, తోఫిక్, యునాస్, ఖయ్యూం, సాయిలు, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పాలకవర్గం పదవీకాలం..
నేటి నుంచి మున్సిపల్‌లో ప్రత్యేక పాలన



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్‌లో పాలకవర్గ పదవీకాలం ముగిసి నేటి నుంచి ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని కార్పొరేషన్‌తో పాటు పట్టణ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా పండిత్ వినీత పవన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోగానే చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో వన్నెల దేవి లావణ్య పదవీ బాధ్యతలు చేపట్టారు.

ఎప్పుడూ సంచలనమే..

ఉమ్మడి జిల్లాలోనే పట్టణ రాజకీయాల నాయకుల పోరు ఎప్పుడూ సంచలనమే. మున్సిపల్‌లో విలీనమైన పెర్కిట్, మామిడిపల్లిని కలుపుకొని 36 వార్డులున్నాయి. 2017 సంవత్సరం పట్టణానికి విచ్చేసిన గత ప్రభుత్వ మాజీ మంత్రి కేటీఆర్‌కు అప్పటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 50 కోట్ల నిధుల ప్రతిపాదనలు అందజేశారు. దీంతో పట్టణంలో స్మశాన వాటికలు, పార్కులు, ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్, అంబేద్కర్ చౌరస్తా వద్ద గల కాకతీయుల కళాతోరణం, 100 అడుగుల జాతీయ జెండా, సిద్ధుల గుట్ట ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 179.50 లక్షలతో ట్రాక్టర్లు, ఆటో, టిప్పర్లు, స్వీపింగ్ మెషిన్, డస్ట్ బిన్లను కొనుగోలు చేశారు. వివిధ వార్డులలో ఒక వంద పందొమ్మిది లక్షలతో మురికి కాలువలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ నిధుల ద్వారా పలు వార్డులలో మురికి కాలువలు, సిసి రోడ్లు, కోవిడ్ 19 నివారణ సందర్భంగా రోడ్లపైకి వచ్చిన మురికి నీటిని డ్రైనేజీలోకి పంపించేందుకు సిసి పైపులను వేయించారు. గత సంవత్సరం జనవరి 4న అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని అప్పటి ఆర్డిఓ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐదు సంవత్సరాల పదవీ కాలంలో నాలుగు సంవత్సరాల రెండు నెలలు పండిత్ వినీత చేయగా, లావణ్య పది నెలలు పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం మారడంతో మున్సిపల్‌పై తిరుగుబాటు జెండా ఎగురవేశారు.

15 రోజులు మున్సిపల్ చైర్మన్‌గా..

2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి అధ్యక్షత వహించేందుకు ఇన్చార్జ్ చైర్మన్‌గా వైస్ చైర్మన్ షేక్‌మున్నాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి ఏడున గత సంవత్సరం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు నెలలుగా జరుగుతున్న నాటకీయ పరిణామాలతో చైర్‌పర్సన్ పీఠం ఖాళీగా ఉండడం, ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతుండడంతో ఇంచార్జ్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ తాత్కాలిక ఉత్తర్వులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అధికారి జారీ చేశారు. దీంతో 15 రోజుల పాటు ఇన్చార్జి చైర్మన్‌గా కొనసాగారు.

ఫిరాయింపులతో బలోపేతమైన కాంగ్రెస్..

2020 జనవరిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో మొత్తం వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ మాత్రమే విజయం సాధించాడు. ఒక స్థానంలో ఎంఐఎం, ఆరు స్థానాల్లో బిజెపి, 23 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించాయి. స్వతంత్రులుగా గెలిచిన ఐదుగురు కౌన్సిలర్లు సైతం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి పట్టణ మున్సిపాలిటీలో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది.. ఎంఐఎంను కలుపుకొని 30 మంది కౌన్సిలర్ల బలంతో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకుంది. ఈ బలంతో ఇక ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి డోకా లేదనిపించింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఓడిపోవడం కౌన్సిలర్ల మధ్య మనస్పర్థాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. దీంతో 21 మంది కౌన్సిలర్లు ఒక్కతాటిపై ఉండి తిరుగుబాటు చేసి తమ పార్టీకి చెందిన చైర్‌పర్సన్ పైనే అవిశ్వాస తీర్మానానికి పట్టుబట్టారు. హైకోర్టుకు వెళ్లి న్యాయపోరాటం సైతం చేసినా.. ప్రభుత్వం మారగా చెప్పాపెట్టకుండా విడుతల వారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఐదు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీకి ఒకే ఒక్క కౌన్సిలర్ గెలువగా పార్టీ ఫిరాయింపుతో మున్సిపాలిటీని అస్తగతం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ గాలి వీచి గత సంవత్సరం మార్చి 21న మున్సిపల్ చైర్పర్సన్‌గా 23వ వార్డు కౌన్సిలర్ అయిన వన్నెల దేవి అయ్యప్ప శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మున్సిపల్‌పై ఆరోపణలు సైతం..

మున్సిపల్ పదవీ కాలంలో అభివృద్ధితో పాటు పలు ఆరోపణలు సైతం వచ్చాయి. అక్రమ ఇంటి నెంబర్లు, అక్రమ కట్టడాలు, నూతన నిర్మాణాల దగ్గర వసూళ్ళు చేశారని ఆరోపణలన్నాయి. డబ్బులు ఇవ్వకపోవడంతో అధికారులతో ఒత్తిడి తెచ్చి నిర్మాణాలను ఆపివేశారు. దీంతో స్థానికంగా ఉన్న కౌన్సిలర్లు భవిష్యత్తు సైతం ప్రశ్నార్థకమే.

పోటీకి సిద్ధమవుతున్న ఆశావాహులు..

గత నెల రోజుల నుండి మున్సిపల్‌లోని పలు వార్డులలో ఆశావాహులు పోటీకి సిద్ధమవుతున్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపి సత్తా చాటాలని ప్రయత్నిస్తూ కదుపుతూ పోరుకు సిద్ధమవుతున్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా



కౌన్సిలర్‌గా ఉన్నప్పటి నుంచి చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజల సమస్యలపై నిర్విరామ కృషి చేశాను. ఇక ముందు కూడా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను.

- వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆర్మూర్.

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, తదితరులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అతిథిగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి గంగారెడ్డి మెమోరియల్ హాల్‌లో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత మాట్లాడుతూ.. ఆటలు అందరినీ ఆలరించాయని అన్నారు. బహుమతులు మరింత క్రీడల పురోగతికి పురికొల్పాలని ఆమె ఆకాంక్షించారు. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు, న్యాయసిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనకదుర్గ, శ్రీనివాస్, ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జిలు పద్మావతి, శ్రీకాంత్, బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు ఖుష్బు ఉపాధ్యాయ్, గోపికృష్ణ, చైతన్య, హరి కుమార్, శ్రీనివాసరావు, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహావిష్కరణ



గద్దర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని గోన్‌గొప్పుల గ్రామంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ నూతన విగ్రహాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గంలో తొలి విగ్రహం గోన్‌గోప్పులలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అంబేద్కర్ భావజాలన్ని పనికిపుచ్చుకొని తన జీవిత కాలం హక్కుల కోసం పోరాడిన నాయకుడు గద్దర్ అని తెలిపారు. తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన గద్దర్.. తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించాడని కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చెందొద్దు

- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి సంతోష్‌రెడ్డి



అర్హులకు పథకాల మంజూరు పత్రాలు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మొదటి విడతలో అర్హులై పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నేరవేర్చుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరెడ్డి సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. దానిలో భాగంగానే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను అమలు చేస్తుందని వివరించారు. ఇందల్‌వాయి మండలంలోని అమ్సన్‌పల్లి, డిచ్‌పల్లి మండలంలోని కమలాపూర్ గ్రామాల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశానుసారం అర్హులైన పలువురికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మాటలను స్క్రీన్ ద్వారా గ్రామస్తులకు వినిపించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వీరస్వామి, యోహన్, ఎంపీడీవో అనంతరావు, తాహసిల్దార్ వెంకట్రావు మాట్లాడారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులు లేక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు మంచి కానుక అందజేశారన్నారు. ఇచ్చిన ప్రతిహామీకి కట్టుబడి ఉన్నారని ఇప్పటికే అనేక హామీలను నెరవేర్చినట్టు తెలిపారు. ఇదే కాకుండా మిగిలిన హామీలను అమలు చేసి తిరుగుతుందని, మాట ఇస్తే మడమ తిప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారని సర్వే ఆధారంగానే లబ్దిదారులను ఎంపిక చేశారని వివరించారు. ఈ సమావేశంలో ఎంపిఓ రాజ్ కాంత్‌రావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, అశ్వంత్, అశోక్, వ్యవసాయశాఖ అధికారి శ్రీకాంత్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్లు గంగాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఇందల్‌వాయి మండలాధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు చిన్‌రెడ్డి సంతోష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న, డిసిసి డెలిగేట్ టి.సుధాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించటం హర్షనీయం

- ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు మైలారం బాలు



నవతెలంగాణ-ఆర్మూర్

కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు మైలారం బాలు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా పోరాటం చేశారని, ఎస్సీ వర్గీకరణ ఎస్సీలోని కులాలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌తో 1994 జులైలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం నుంచి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి, మాదిగలకు రిజర్వేషన్లు అమలు చేయాలని అంశాన్ని ప్రచారం చేసి మాదిగలు, ఉపకులాల ప్రజలను చైతన్య పరిచారని వివరించారు.

101 అడుగుల జెండా.. ఐక్యతకు నిదర్శనం

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- బోధన్‌లో 101 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ఏకచక్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 101 అడుగుల జాతీయ జెండా ఐక్యతకు నిదర్శనమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏకచక్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఐక్యతా భావంతో మెలగాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 101 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేసిన ఏకచక్ర సేవా సమితికి ఆయన వంతుగా రూ.1,10,000లు అందజేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థిని చేసిన ప్రసంగానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముగ్ధుడై విద్యార్థినిని అభినందించారు. ముందుగా చిన్నారులచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఏకచక్ర సేవా సమితి ప్రతినిధులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంకు సంధ్య దాము, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యార్థిని, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న విద్యుత్ ఏఈ



నవతెలంగాణ-మోపాల్

మండల విద్యుత్ ఏఈ ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్ ఏఈ బాబా శ్రీనివాస్‌కు వరంగల్ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ డిస్కోమ్ సిఎండి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేశారు.

ఉత్తమ అవార్డు అందుకున్న మండల వ్యవసాయాధికారిణి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


ప్రసంశాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్

ఉత్తమ సేవలందించినందుకు గానూ మండల వ్యవసాయాధికారిణి దేవిక కలెక్టర్ రాజీవ్ గాంధీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ఆదివారం అందుకున్నారు.

ప్రజా ప్రతినిధుల సన్మానం..

మండల వ్యవసాయ అధికారిణి దేవిక కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడంతో మండలంలోని నారాయణపేట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, సొసైటీ చైర్మన్లు కాటిపల్లి నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)


పెన్నులు, బుక్‌లు అందజేస్తున్న దృశ్యం

మండలంలోని ఘన్‌పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నవతెలంగాణ ఉమ్మడి మండల రిపోర్టర్ ఇందూర్ సాయిలు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మనవంతుగా సేవలందిస్తే వారు చదువులో మరింత ముందుకుపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికారంలో చేసిందేమీలేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధికి పాటుపడుతుంది
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-విలేకరుల బృందం


రెంజల్ : ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం


మోపాల్ : పత్రాలు అందజేస్తున్న మానాల


బాల్కొండ : పత్రాలను చూపుతున్న లబ్దిదారులు

రెంజల్ : బీఆర్ఎస్ అధికారంలో ఉండి చేసిందేమీలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధికి పాటుపడుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పేపర్‌మిల్లు గ్రామంలో నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డు లేని పేదలకు రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతన్నలకు రైతు భరోసా లాంటి పథకాలను చేపట్టి వారికి ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు గుజుల సాయిరెడ్డి, ధనుంజయ్, రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, జావీద్, సాయిబాబాగౌడ్, గియాసోద్దీన్, సిహెచ్ రాములు, సురేందర్‌గౌడ్, హజీ ఖాన్, ఉబేద్ అలీ, మండల ప్రత్యేక అధికారి వాజీదు హుస్సేన్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, గ్రామ కార్యదర్శి జక్కు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే రూ.100 కోట్లు ఉండాలి

బాల్కొండ : అసెంబ్లీ ఎన్నికలలో బాల్కొండ ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే 100 కోట్లు ఉండాలంటూ నాయకులు చర్చించుకుంటున్నారని.. అంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో ప్రజలు గుర్తించాలని గత ఎన్నికలను ఉద్దేశించి తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆదివారం నుంచి అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా బాల్కొండ మండలంలో జలాల్‌పూర్ గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆదివారం జలాల్‌పూర్ గ్రామంలో పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో నాలుగు పథకాల అర్హులైన లబ్ధిదారులకు అధికారులతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు 23, ఆత్మీయ భరోసా 73, రేషన్ కార్డులు 46, రైతు భరోసా 380 మంది లబ్ధిదారులకు పథకాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అర్హత ఉండి పథకాలు రానివారు నిరాశ చెందకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు సరైన నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, మండల పరిషత్ ప్రత్యేక అధికారిని రసూల్ బి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీఓ గంగ మోహన్, ఎస్ఐ బి.నరేష్, ఎంఈఓ రాజేశ్వర్, ఏవో లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, గుండేటి గంగారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఇమ్రాన్ ఖాన్, కిషన్‌గౌడ్, ఏపీఓ ఇందిరా, ఏఈఓ రేష్మ, నాయకులు సంజీవ్‌గౌడ్, షేక్ జావిద్, గుండేటి సంజీవ్, యూనుస్, కుందారపు శ్రీనివాస్, షేక్ వాహబ్, ప్రవీణ్ గౌడ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : మండలంలోని లింగాపూర్ గ్రామంలో పలు పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరాజ్, ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్, తహసీల్దార్ షబ్బీర్, ఎంపీవో జావేద్, డీటీలు శ్రీనివాస్, అశ్విన్, ఏపీవో నర్సయ్య, సూపరింటెండెంట్ భీమ్‌రావు, ప్రిన్స్, ఏఈఓలు, టిఏలు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలకు మహర్దశ ప్రారంభమైందని అన్నారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, బాడ్సి శేఖర్ గౌడ్, ఎన్డీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, నిమ్మల మోహన్ రెడ్డి, రాధాకృష్ణ, పసుల శ్రీనివాస్, తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ కిరణ్ కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : గత పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ప్రభుత్వం ఇవ్వలేదని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని మండలంలోని కోమన్‌పల్లి గ్రామంలో నిర్వహించారు. 38 రేషన్ కార్డ్‌లను, 302 మందికి రైతు భరోసా, 69 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 92 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సాయి బాబాగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ పండిత్ వినీత పవన్, కౌన్సిలర్లు వనం శేఖర్, మురళి, శివ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, నదీమ్, మోయిసిన్, శ్రీనివాస్, నాగరాజు, అశోక్, టైసిన్, రాజుభాయ్, రవీందర్, భుపెందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ధృవీకరణ పత్రాలు పంపిణీ..

మోర్తాడ్ : ప్రభుత్వం ప్రతిశాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలోని లబ్ధిదారులకు ఆదివారం ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. మండలంలోని దోన్‌పాల్ గ్రామంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ పాల్గొని లబ్దిదారులకు ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలను అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో తిరుమల, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీవో శ్రీధర్, మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి : మండలంలోని సీతాయిపేట్ గ్రామంలో పథకాలకు ఎంపికైన అర్హులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 50, కొత్త రేషన్ కార్డులు 93, రైతు భరోసా 254 మందికి, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న గ్రామస్థులకు జాబితా ఆధారంగా అధికారులు పరిశీలించి వాటి నుండి 123 మందిని గుర్తించి గుర్తింపు పత్రాలను లబ్దిదారులకు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతీ, ఎంపిడిఓ బాలకృష్ణ, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ధర్పల్లి, హొన్నాజీపేట సొసైటీ చెర్మన్లు చెలిమెల మల్లికార్జున్, జనార్దన్ రెడ్డి, ఏపీఎం సునీత, వినోద, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాలరాజ్, సుభాష్, మిట్టపల్లి గంగారెడ్డి, లోక్కిడి రాములు, ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సీతాయిపేట గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

మాక్లూర్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోందని డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. నాలుగు సంక్షేమ పథకాలకు కొత్త రేషన్ కార్డులకు తహసీల్దార్ శేఖర్, రైతు భరోసా మండల వ్యవసాయ అధికారి పద్మ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపీఓ శ్రీనివాస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏపిఓ ఓంకార్ ఇంచార్జ్‌లుగా వ్యవహరించారు. గ్రామంలో రైతు భరోసా 420, కొత్త రేషన్ కార్డులు 135, రేషన్ కార్డ్‌లో ఆడింగ్ 267, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 55, ఇందిరమ్మ ఇళ్లు 99 మందికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ ముత్తెన్న, మండల తహసీల్దార్ శేఖర్, ఎంపీఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఉమామ సాహెర్, ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం చైర్మన్ బురోల్ల అశోక్, ఏఎంసి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : పలు పథకాలకు ఎంపికైన వారికి మంజూరు పత్రాలను మండలంలోని నారాయణపేట గ్రామంలో లబ్దిదారులకు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అంకిత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీఓ యూసుఫ్ ఖాన్, డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, మండల ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సాయ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగపూర్ గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పథకాలకు అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఐకెపి ఏపిఎం కుంట గంగారెడ్డి, ఈజిఎస్ ఏపీవో విద్యానంద్, పంచాయతీ కార్యదర్శి సంధ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల మంజూరు పత్రాల అందజేత..

ముప్కాల్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాల మంజూరు పత్రాల కార్యక్రమాన్ని మండలంలోని వేంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి స్రవంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్హులైన లబ్దిదారులకు పథకాల మంజూరి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వేంపల్లి సొసైటీ చైర్మెన్ జక్క రాజేశ్వర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ ఆనంద్, మండల తహసిల్దార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి సాయికృష్ణ, మండల పంచాయతీ అధికారి గౌస్ మోహినోద్దీన్, మండల, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాక్లూర్‌లో..

భారత రాజ్యాంగం ప్రవేశికను అందరూ పఠనం చేయాలి : ఎస్ఎఫ్ఐ


రాజ్యాంగ పఠనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భారత రాజ్యాంగం ప్రవేశికను అందరూ పఠనం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు శివ సూచించారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో వర్సిటీలోని న్యూబాయ్స్ హాస్టల్‌లో 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని పఠనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగంపైన అనేక దాడులు చేయడానికి కుట్రలు చేస్తోందని వాపోయారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యాలలో బిజెపి కుట్ర బయటపడిందని అన్నారు. అదే విధంగా రాజ్యాంగాన్ని, సార్వసత్తాక, సౌమ్యవాద, లౌకికవాదం, సోషలిజం అనే పదాలను భారత రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించడం కోసం విశ్వ ప్రయత్నాలు చేసిందని పేర్కొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఇచ్చిన తీర్పుతో బిజెపి చతికిల పడిపోయిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా బీజేపీ భారత రాజ్యాంగాన్ని గౌరవించి అస్థిరపరిచే కుట్రలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ నాయకులు పృథ్వి, సంతోష్, నిరంజన్, నాగేంద్ర, అజయ్, సాగర్, మధు, గణేష్, హరీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం విద్యార్థులకు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య చేతుల మీదుగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అంతకుముందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, డైరెక్టర్లు రంజిత్, నవీద్, మహిపాల్, మధులత, రాములు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుంకెట రవి, నాయకులు బుచ్చి మల్లయ్య, పాలెం చిన్న గంగారాం, పూజారి శేఖర్, సుంకెట శ్రీను, ప్రదీప్, అజార్, మారయ్య, నరేందర్, కార్యదర్శి మెర్సీ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళా మండలి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మహిళా మండలి నూతన కమిటీని ఆదివారం ఉదయం మహిళ మండలి భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ద్యావరాశెట్టి లలిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా నేర సరిత, క్యాషియర్‌గా అమీనా బేగం, సెక్రటరీగా అడ్డిచెర్ల భూలక్ష్మి, జాయింట్ సెక్రెటరీగా ఉల్లి వెంకవ్వ, సలహాదారులుగా పెండెం వనజ, నాయకుడు పద్మ, కట్ట లక్ష్మి, నిమ్మ కవిత, గట్టుపల్లి మమత, జమలగిరి లావణ్య, పెంట్ వరలక్ష్మి, జిట్ట రాజమణి, దుప్పటి అంజలి, జక్కుల వనితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ముప్కాల్ ఏఎస్సైకి పురస్కారం

నవతెలంగాణ-ముప్కాల్



గత 25 సంవత్సరాలుగా నిర్దిష్ట స్థాయిలో వృత్తి రీత్యా నైపుణ్యతతో విధులు నిర్వర్తిస్తున్న ముప్కాల్ ఏఎస్సై గంగారాం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ చేతుల మీదుగా ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'అతి ఉత్కృస్ట్ సేవ పదక్' సేవ పతాకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముప్కాల్ పోలీసు శాఖ సిబ్బంది ఏఎస్సై గంగారాంను అభినందించారు.

రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన శ్రీనిధికి సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్ 2023-24 మొదటి సంవత్సర విద్యార్థిని కుమారి శ్రీనిధి వార్షిక పరీక్షలలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. 500 మార్కులకు గాను 496 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బుద్దీరాజ్ శాలువా కప్పి సన్మానించారు. రెండవ సంవత్సరంలో కూడా రాష్ట్రస్థాయి మార్కులు సాధించే విధంగా విద్య బోధన జరుగుతుందని కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు వెంకటేశ్వర్, అస్మ కౌసర్ అన్నారు.

యువజన సంఘాలకు ఆటల పోటీలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో ఆదివారం స్థానిక యువజన సంఘాల సభ్యులకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు బందెల రాజు వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. వాలీబాల్‌లో మొదటి బహుమతిని రైజింగ్ స్టార్ యూత్, ద్వితీయ బహుమతి ఎక్స్ టీం యూత్ సభ్యులు గెలుపొందారు. కబడ్డీలో మొదటి బహుమతిని ఎక్స్ టీం యూత్, ద్వితీయ బహుమతిని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు సభ్యులు గెలుపొందారు. గెలుపొందిన జట్లకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం బహుమతులను అందజేశారు. కీరా పోటీల్లో పాల్గొని విజయవంతం చేసిన స్థానిక యువజన సంఘాల సభ్యులకు బందెల రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, పిఈటి ప్రేమ్, యువకులు చరణ్, సుఖేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా రవికుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



జిల్లాలోని ప్రభుత్వ ఇంటర్మీడియెట్ జూనియర్ కళాశాలల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా తిరుమలపూడి రవికుమార్ ఎంపికయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు చేతుల మీదుగా ఆదివారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కాగా ఈయన జిల్లా ఇంటర్ విద్య అధికారిగా కూడా కొనసాగుతున్నారు.

విజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పురస్కారాలు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ఆదివారం బాల్కొండ, ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ముప్కాల్ ఏఎస్సై సురేష్, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరీ శేఖర్, కోశాధికారి సందీప్ మాట్లాడారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్, క్యారం, షటిల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఐశ్వర్యం హోమ్స్ మధు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

సాంస్కృతిక, కూచిపూడి విద్యపై పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వారు ప్రాచీన కళాకేంద్ర చండీగర్ యూనివర్సిటీ నుంచి ఆంధ్ర, తెలంగాణలో సాంస్కృతిక, ప్రాథమిక విద్యను అందజేస్తూ పరీక్షలు నిర్వహించినట్టు పట్టణంలోని భారతి నృత్యానికేతన్ నాట్య గురువు సరోజా సుధీర్ ఆదివారం తెలిపారు. సాంస్కృతిక విద్య మీద అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఎనిమిదేళ్ల నుంచి పిల్లలను కూచిపూడి విద్య అవగాహన తెలియజేస్తూ పిల్లలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. అపూర్వ జోషి గురువు విద్యార్థులు 11 మంది, భారతీ నృత్యానికేతన్ నుంచి 20మంది విద్యార్థులు ఇందులో పాల్గొని ప్రతిభ కనబరిచినట్టు తెలిపారు.

పెర్కిట్ ఉన్నత పాఠశాలకు మైక్ సిస్టం వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి రాజయ్య వేదశ్రీ దంపతులు పాఠశాలకు 20వేల విలువగల మైక్ సిస్టం వితరణ చేశారు. కార్యక్రమంలో పెర్కిట్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బిఎస్‌బి రాజు, కోశాధికారి నచ్చ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ సర్కార్ రైతు వ్యతిరేక విధానాపై నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మోడీ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్‌కేఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ బి.భాస్కర్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఎస్‌కెఎం రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య, పి రామకృష్ణ, కంజర భూమయ్య, జిల్లా కన్వీనర్లు సురేష్ బి గంగారెడ్డి, వేల్పూర్ భూమయ్య, అడ్డికే రాజేశ్వర్ మాట్లాడారు.

డిచ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓకు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మోహమ్మద్ షరీఫ్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సీఐ కే మల్లేష్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ బస్వారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వేమూరి గాంధీదాస్, కమలాపూర్ వారి స్మారకార్థం 5000ల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని ఆదివారం అందజేశారు. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తేజా డిఫెన్స్ అకాడమీ అండ్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ అధినేత చెట్టుకింద సతీష్ రావు పదివేల ఆర్థిక సహకారంతో బహుమతులను అందజేశారు.

ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్‌కు ప్రశంసాపత్రం, క్యాష్ అవార్డు

శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అమ్మన్‌పల్లి సెక్షన్ పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెలకొల్పిన ప్లాంటేషన్ చూడముచ్చటగా ఉండడంతో బెస్ట్ ప్లాంటేషన్‌లో భాగంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్‌కు ప్రశంసాపత్రంతో పాటు పదివేల రూపాయల క్యాష్ అవార్డును గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ డిఎఫ్ఓ వికాస్ మీనా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ మాట్లాడుతూ ఫారెస్ట్ పరిధిలో ఉన్న అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ లలో మొక్కల సంరక్షణకు అనుక్షణం జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షించడం జరుగుతుందన్నారు. సమిష్టి కృషి వల్లే ప్రశంసపత్రం లభించిందని పేర్కొన్నారు. రేంజ్ అధికారి రవి మోహన్ భట్‌కు ప్రశంసపత్రం క్యాష్ అవార్డు రావడంతో తోటి సిబ్బంది రేంజ్ అధికారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడికి ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టడానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ ఉద్యమకారుడు అద్దంకి లింగయ్యను ఆదివారం బోధన్ పట్టణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. అద్దంకి లింగయ్య గత కొన్ని సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా పాల్గొంటూ ఉద్యమానికి తన సేవలను అందిస్తున్నారు. గ్రామ, గ్రామాన తిరుగుతూ, బోధన్ పట్టణంలో కూడా ఎమ్మార్పీఎస్ కమిటీలు వేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన విశేషంగా కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదివారం బోధన్ పట్టణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బిజెపి నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌసోద్దీన్, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని బోర్గం (కే) గ్రామంలోని విద్యార్థులకు బహుమతులను మట్ట చరణ్ అనే యువకుడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సంబరాలు

నవతెలంగాణ-నవీపేట్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచి ఆదివారం సంబరాలు చేసుకున్నారు.

నవతెలంగాణ



దొమకొండ: లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



గాంధారిలో...



లింగంపేట్: మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ, మండల ప్రత్యేక అధికారి సురేందర్

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

- పథకాల అమలు నిరంతరం.. రాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో అట్టహాసంగా నాలుగు పథకాల ప్రారంభోత్సవ వేడుకలు



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రైతు భరోసా, ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రారంభోత్సవం (లాంచింగ్) సందర్భంగా ఆదివారం మాచారెడ్డి మండలం రాజ్ ఖాన్ పేట్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత కార్యక్రమానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం రోజున ప్రారంభిస్తున్నదని (లాంచింగ్) , అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, గృహ నిర్మాణ శాఖ పి.డి. విజయపాల్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజు, తహసీల్దార్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

లింగంపేట్ : అర్హులు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ద్యేయమని డీఆర్‌డీవో పీడీ, మండల ప్రత్యేక అధికారి సురేందర్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎల్లారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఎల్లారం గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎల్లారం గ్రామంలో రైతు భరోసా 86 లబ్ధిదారులు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 36 కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు పంపించామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను 4 ఎంపిక చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేష్, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఎంపీఓ మలహరి, ఏపిఎం శ్రీనివాస్, ఎల్లారం గ్రామ ప్రత్యేక అధికారి రజినీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్, మండల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం

సదాశివనగర్ : మండలంలోని వజ్జాపల్లి గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలను పంపిణి చేశారు. రేషన్ కార్డులు 5264 కొత్తగా పేర్లను నమోదు చేశారు. ఆత్మీయ భరోసా 11 మంది ఇందిరమ్మ ఇల్లు 110 రైతు భరోసా ఒక వెయ్యి 40 మందికి పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ప్రత్యేక అధికారి చంద్ర నాయక్, తహసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జూకాంటి సంగారెడ్డి, వ్యవసాయ అధికారి ప్రజాపతి ఎంపీఓ సురేందర్ రెడ్డి. ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం రాజిరెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శిలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ: మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

తాడ్వాయి : పేదల అండగా ఉండి ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయేనని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం సంతాయిపేట్ గ్రామంలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామానికి చెందిన 151 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 476 మందికి రైతు భరోసా 22 రైతు ఆత్మీయ భరోసా 105 మంది పేదలకు రేషన్ కార్డులు మంజూరు కాగా పత్రాలు అందజేసినట్టు మండల ప్రత్యేక అధికారి రాజా రామ్, తెలిపారు. ఈ సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని పేర్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, పంచాయతీ అధికారిని సవితా రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి నరసింహులు ఏపీఎం మనోహర్, ఎస్సై వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, షౌకత్ అలీ, రాజ్వీర్, అఖిల్ రావు, మెట్టు రామచంద్రం, మేకల రాజు, సంతాజి గారి సుధాకర్ రావు, రాజేశ్వరరావు, సుతారి సాయవ్వ, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రొస్టింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బండారి పరమేష్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీప్రసన్న, తాసిల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీవో లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తూర్పు రాజులు, గాంధారి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కామెల్లి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. దోమకొండ మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, తాసిల్దార్ సంజయ్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోగుల సాయిలు, గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రబోయిన స్వామి, ఆశపోయిన శ్రీనివాస్, రామస్వామి గౌడ్, జలిగం నాంపల్లి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఆదివారం మండలంలోని కన్నాపూర్ తండాలో నాలుగు పథకాల లబ్దదారులకు ప్రోసిడింగ్‌లను అందజేశారు. ఆత్మీయ భరోసా 19 మంది లబ్ధిదారులకు, రైతు భరోసా 116 మందికి, రేషన్ కార్డులు 48 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 17 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాస్, తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, మండల పశు వైద్యాధికారి రామచందర్, ఏవో భాగ్యశ్రీ, ఏపీవో ధర్మారెడ్డి, ఎస్ఐ నరేష్, ఆర్ ఐ రవి కిరణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ గొల్లపల్లి లక్ష్మా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.



రామారెడ్డి: లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



సదాశివనగర్‌లో...



తాడ్వాయిలో...